పారిశుధ్యం అస్తవ్యస్తం

బోథ్ ప్రధాన రహదారి పక్కనే నిలిచిన వర్షపు నీరు

పైపు కల్వర్టు వద్ద కాలువ లేక ఇళ్ల మధ్య పారుతున్న నీరు

బోథ్, జులై 21: బోథ్‌లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. బస్టాండ్ నుంచి తహసీల్, మండల పరిషత్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల వైపు వెళ్లే ప్రధాన రహదారికి ఓవైపు వర్షపు నీరు నిలిచిపోవడంతో నీటి కుంటలా కనిపిస్తున్నది. కొద్ది దూరంలో ఉన్న పైపుకల్వర్టు వద్ద కాలువ లేకపోవడంతో నీరు ఇళ్ల మధ్యలోకి ప్రవహిస్తున్నది. బోథ్-నిర్మల్ రహదారిపై పలుచోట్ల మురుగు నీరు ప్రవహిస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నది. కొత్త కాలనీ, సాయినగర్‌లోని కాల్వల్లో పూడిక తీయక నీరు నిలిచి దుర్గంధం వ్యాపిస్తున్నదని ఆయా కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పిచ్చి మొక్కలు తొలగించండి

బావి చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు

సిరికొండలోని రెండో వార్డులో ఉన్న తాగునీటి బావి చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగాయి. దీంతో విష పురుగులు, పాములు వస్తున్నాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పిచ్చి మొక్కలు తొలగించి బావిలో బ్లీచింగ్ పౌడర్ వేయాలని కోరుతున్నారు. - ఇచ్చోడ (సిరికొండ), జూలై 21

రహదారి ఇలా... ప్రయాణం ఎలా

కురుస్తున్న వర్షాలకు బజార్‌హత్నూర్ మండలం ఉమార్ద గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు బురదమయం కావడంతో ప్రజలు వివిధ పనుల నిమిత్తం గ్రామం నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. వర్షాలు అధికంగా కురిస్తే గ్రామానికి రాకపోకలు నిలిచిపోతాయి. వానకాలంలో ఎవరికైన ఆరోగ్య సమస్యలు వస్తే వారి పరిస్థితి అంతే అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి తమ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. -బజార్‌హత్నూర్, జూలై 21

బురదలో నుంచి బైక్ తీస్తున్న గ్రామస్తుడు

కుంటాల జలపాతం సందర్శన నిలిపివేత

నేరడిగొండ, జూలై 21 : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కుంటాల జలపాతం పర్యాటకుల సందర్శన ఆదివారం నుంచి మూడు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు నేరడిగొండ అటవీశాఖాధికారి గణేశ్ తెలిపారు. జలపాతాన్ని వీక్షించే క్రమంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు అనుమతులు నిరాకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి జలపాతానికి రాకుండా సహకరించాలని ఆయన కోరారు.

పౌరాదేవి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

నేరడిగొండ, జూలై 21 : గురుపౌర్ణమి పురస్కరించుకొని మహారాష్ట్రలోని పౌరాదేవి ఆలయాన్ని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆదివారం సందర్శించారు. టెంకాయలు కొట్టి జగదాంబదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ సేవాలాల్ మహారాజ్ పుణ్యసమాధిని దర్శించుకుని శ్రీ శేఖర్ మహారాజ్ చేతుల మీదుగా పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ ప్రతినిధులు శాలువాతో సన్మానించారు.

వెల్నెస్ సెంటర్ క్యాంపునకు స్పందన

బోథ్, జూలై 21: బోథ్‌లో మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ తరపున ఎస్ఆర్ న్యూట్రిషియన్ సహకారంతో వాసవి పాఠశాలలో ఆదివారం నిర్వహించిన క్యాంపునకు స్పందన లభించిందని వెల్నెస్ కోచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, సంజన రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వెల్నెస్ శిక్షకురాలు సూర్యవంశీ రమాదేవి మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మాసం అనిల్‌కుమార్, వాసవి విద్యానికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి గంగయ్య, రంజిత్, నర్సయ్య పాల్గొన్నారు.

నేడు భీమన్న దేవుని పండుగ

ఎదులాపురం, జూలై 21 : భీమన్న దేవుని పండుగను సోమవారం నిర్వహించనున్నట్లు తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య తెలిపారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని గాంధీపార్కులోని భీమన్న ఆలయంలో ఏర్పాట్లను సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచనలు చేశారు. భీమన్న దేవుని పండుగ వేడుకలకు ముదిరాజ్ బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గౌతమ బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలి

భైంసా, జూలై 21: గౌతమ బుద్ధుడు చూపిన శాంతి మార్గంలోనే అందరూ నడవాలని ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బౌద్ధాచార్యులు హేమ్లే ప్రసంజిత్ అన్నారు. పట్టణంలోని ఏపీ నగర్, రాహుల్ నగర్‌లో ఆదివారం వర్షావాస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జంగ్మే లక్ష్మణ్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

ఎదులాపురం, జూలై 21 : బుద్ధుల పవిత్ర 2568వ ఆషాఢ పౌర్ణమి వర్షావాస్ ప్రారంభమైందని భారతీయ బౌద్ధమహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞకుమార్ అన్నారు. పట్టణంలోని కైలాస్‌నగర్‌లోని అశోక్ బుద్ధవిహార్‌లో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గౌతమ బుద్ధుడు విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మాత రమాబాయి అంబేద్కర్ చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా నాయకులు ప్రతి బుద్ధవిహార్, వార్డుల, మండలాలు తిరుగుతూ బౌద్ధ ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విఠల్, సభ్యులు రాందాస్, దయానంద్‌కాంబ్లే, జితేందర్ పవార్, ఉజ్వల పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: బౌద్ధ భిక్షువు పూజ భంతే జీవక్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

ఇంద్రవెల్లి, జూలై 21: బుద్ధుడి బోధనలు సమాజంలో ఉన్నతమైన జీవితానికి దిక్సూచిగా నిలిచాయని బౌద్ధ భిక్షువు పూజ్యభంతే జీవక్ అన్నారు. ఆదివారం మిలింద్ నగర్ త్రీరత్న బుద్ధ విహార్‌లో ఆషాఢ పౌర్ణమి పురస్కరించుకుని బౌద్ధ వర్షావాస్ దివస్‌ను బౌద్ధ భిక్షువు పూజ్యభంతే జీవక్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో కామ్‌రాజ్ వాగ్మారే, లక్ష్మణ్, మస్కే రాజ్‌వర్ధన్, ఆనంద్‌రావ్, సునీల్, బాబు, సంతోష్, అనిల్ పాల్గొన్నారు.

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

జైనథ్: పూజలు చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

నిర్మల్‌అర్బన్: పూజలు చేస్తున్న భక్తులు

భోథ్: కైలాస్‌టేకిడిలో పూజ చేస్తున్న లింబాజీ మహారాజ్, హాజరైన భక్తులు

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దత్తాత్రేయ, సాయిబాబా ఆలయాల్లో ఉదయం నుంచే భక్తుల సందడి కనిపించింది. ఆలయాల నిర్వాహకులు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అర్చకులు అభిషేకాలు, హారతి, పల్లకీ సేవ కార్యక్రమాలు నిర్వహించారు.

-నమస్తే నెట్‌వర్క్, జూలై 21

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఇంద్రవెల్లి, జూలై 21: మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పొల్లుగూడ గ్రామానికి చెందిన సిడాం మానిక్‌రావ్‌కు గాయాలయ్యాయి. ఆదివారం బైక్‌పై సిడాం మానిక్‌రావ్ ఇంద్రవెల్లికి వస్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డుపై పడిపోవడంతో స్వల్ప గాయాలయ్యాయి. సిడాం మానిక్‌రావ్‌ను 108 సిబ్బంది ఆత్రం అశోక్ మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఎదులాపురం, జూలై 21 : ఆదిలాబాద్‌లోని మార్కెట్ యార్డు సమీపంలో ఆదివారం పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులో తీసుకొని స్టేషన్‌కు తరలించినట్లు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్‌రావు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.20.040 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

వెలమ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఎదులాపురం, జూలై 21 : వెలమ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం మావలలోని పద్మనాయక కల్యాణ మండపంలో వెలమ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదిలాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన మహోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ శాఖలో పని చేస్తూ ఇటీవల ఉద్యోగోన్నతి, ఉద్యోగ విరమణ పొందిన వెలమ సభ్యులు, ప్రభుత్వ శాఖలలో ఉద్యోగం పొందిన అభ్యర్థులు, పదో తరగతి పరీక్షల్లో 10 జీపీ పాయింట్లు, పొందిన విద్యార్థులను సన్మానించారు. ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు నెమ్మని వెంకట్రావు, వెలమ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బెజ్జంకి రవీంద్ర, వెలమ సంఘం ప్రాంతీయ కమిటీ బాధ్యుడు జగన్న, మనోహర్, మున్సిపల్ మాజీ చైర్మన్ రంగినేని మనీషా పవన్ రావు, జైనథ్ మండల మాజీ అధ్యక్షుడు రోకండ్ల రమేశ్, వేపా సభ్యులు, ఉద్యోగులుపాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

జైనథ్(బేల), జూలై 21 : ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం బేల మండలంలోని టాక్లి గ్రామంలో పాయల్ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి విజయ్, మండలాధ్యక్షుడు దత్త నిక్కం, టాక్లి గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన టీఏజీఎస్ సభ్యులు

రాష్ట్ర గవర్నర్‌కు వినతిపత్రం ఇస్తున్న టీఏజీఎస్ సభ్యులు

ఎదులాపురం, జూలై 21 : నాన్ ఏజెన్సీలో ఉన్న వంద శాతం జనాభా కలిగి ఉన్న గ్రామాలను ఏజెన్సీలో కలపాలని, 5వ షెడ్యూల్ ప్రాంతాన్ని కాపాడాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ మేరకు ఆయనతో గిరిజన సమస్యలు వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న అన్ని డిపార్ట్మెంట్‌ల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ సమస్యలపై గవర్నర్ సానుకూలంగా స్పందించారు త్వరలో ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటిస్తానని అన్ని సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని ప్రతినిధి బృందంకు హామీ ఇచ్చారు. కలిసిన వారిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, ఉపాధ్యక్షులు తొడసం భీంరావ్, రవికుమార్, తదితరులు ఉన్నారు.

రామారావ్ మహారాజ్ జయంతి

ఉట్నూర్ రూరల్, జూలై 21: హస్నాపూర్ గ్రామంలో బంజారా ఆధ్మాత్మిక గురువు రామారావ్ మహారాజ్ జయంతి, గురుపౌర్ణమి ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సేవాలాల్ మహారాజ్ ఆలయం నుంచి రామారావ్ మహారాజ్ విగ్రహం వరకు ర్యాలీ తీశారు. విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ విఫలం

జైనథ్, జూలై 21: రైతు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం అన్నారు. ఆదివారం మండలంలోని నిరాల గ్రామంలోని త్రినేత్ర గార్డెన్‌లో బీజేపీ మండలాధ్యక్షుడు కట్కం రాందాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ మండల కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతుకు మొదటి విడుతగా రూ.లక్ష రుణానికి రూ.56 వేలు, రూ.40 వేలు అకౌంట్లో వేసి రైతులను మభ్యపెడుతుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రమేశ్, దీపాయిగూడ ఎంపీటీసీ కరుణాకర్ రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షుడు రాకేశ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల పరిశీలన

ఇచ్చోడ, జూలై 21 : ఎడతెరిపి లేని వర్షాలకు మండల కేంద్రంలో దెబ్బతిన్న లోతట్టు ప్రాంతాలను ఆదివారం ఎంపీడీవో లక్ష్మణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగుల వద్దకు ఎవరూ వెళ్లవద్దని సూచించారు. వర్షం వల్ల ఆస్తులు, పంట నష్టం జరిగితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

నేరడిగొండ, జూలై 21 : నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రజలకు సూచించారు. నిత్యం కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశాలుంటాయని పేర్కొన్నారు. అందుకు ఎలాంటి అత్యవసరమున్న వెంటనే అధికారులను సంప్రదించాలని కోరారు.

బోథ్, జూలై 21 : భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోథ్ ఎస్ఐ రాము సూచించారు. ఆదివారం నక్కలవాడ వాగు వంతెన వద్ద ఎక్స్‌కవేటర్ సహాయంతో చెట్ల మొదల్లు, ముళ్ల కంపలు తీయించారు. అనంతరం గిరిజనులతో మాట్లాడారు. వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వాగు నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో దాటవద్దని సూచించారు. అత్యవసర పనులుంటేనే బయటకు వెళ్లాలని, వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీసులను అభినందించిన మంత్రి

నిర్మల్ అర్బన్, జూలై 21 : మహబూబ్‌ఘాట్ రోడ్డులోని లోయలో పడిన కారులో నుంచి ముగ్గురు వ్యక్తులను రక్షించిన పోలీసులను జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అభినందించారు. అర్ధరాత్రి డయల్ 100కు సమాచారం అందడంతో హుటాహుటిన పోలీసులు అక్కడికి చేరుకొని ప్రాణాపాయ స్థితిలో కారులో ఉన్న వారిని బయటకు తీసుకువచ్చి దవాఖానకు తరలించారు. వారు చేసిన సేవలను అభినందించారు. ప్రమాదం జరిగిన తీరును క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎస్పీ జానకి షర్మిలను అడిగి తెలుసుకున్నారు.

23లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి

నిర్మల్ అర్బన్, జూలై 21 : నిర్మల్ జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు పురుషుల విభాగంలో 19 సంవత్సరాలలోపు , మహిళల విభాగంలో ఓపెన్ కేటగిరికి చెందిన క్రీడాకారులు తమ పూర్తి వివరాలతో జిల్లా యువజన క్రీడల శాఖ వెబ్‌సైట్‌లో http nirmal.dsats.co.in లో ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9849913071, 7013396536 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

బంగారు వర్ణ తాపడం ఏర్పాటు చేయడం అభినందనీయం

బంగారు తాపడాన్ని ప్రారంభిస్తున్న జడ్జి కర్ణ కుమార్

నిర్మల్ అర్బన్, జూలై 21 : నిర్మల్‌లోని గండి రామన్న సాయిబాబా ఆలయంలో బంగారు వర్ణ తాపడం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా జడ్జి కర్ణ కుమార్ అన్నారు. గురు పౌర్ణమి పురస్కరించుకుని లక్కడి జగన్మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి సోదరులు రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన బంగారు వర్ణ తాపడాన్ని ఆదివారం ప్రారంభించారు. బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమేశ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఉప్పల నందు, పూదరి నరహరి, లింగారెడ్డి, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ప్రిన్సిపాల్‌కు సన్మానం

వినోద్‌కుమార్‌ను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నిర్మల్ చైన్‌గేట్, జూలై 21: గురుపౌర్ణమి పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్‌ను ఆదివారం క్లబ్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో కార్యక్రమ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, సెక్రటరీ శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి లక్ష్మీనారాయణ గౌడ్, జోన్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, జిల్లా చైర్మన్ పిడుగు గంగారెడ్డి, బాపురెడ్డి, సురేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, కన్నయ్య పాల్గొన్నారు.

వాగులో పడి ఒకరి గల్లంతు

ఉట్నూర్ రూరల్, జూలై 21: ఉట్నూర్ మండలం బొప్పరికుంట గ్రామానికి చెందిన టేకం లక్ష్మణ్(28) గంగాపూర్ వాగులో గల్లంతయ్యాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... టేకం రాజు, టేకం లక్ష్మణ్ సొంత పనులపై ఉట్నూర్‌కు వచ్చారు. పని ముగించుకొని తిరిగి గ్రామానికి బయలు దేరారు. గంగాపూర్ వద్ద వాగు దాటే క్రమంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఇద్దరు వాగులో కొట్టుకుపోయారు. టేకం రాజు చెట్టు కొమ్మ పట్టుకొని బయటకు వచ్చాడు. టేకం లక్ష్మణ్ వాగులో గల్లంతయ్యాడు. రెస్క్యూటీం సహాయంతో పోలీసులు గాలింపు చేపట్టారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో గాలింపునకు అంతరాయం కలుగుతుందని పోలీసు అధికారులు తెలిపారు.

భారీ వర్షాలకు వాగులు దాటొద్దు

నేరడిగొండ, జూలై 21 : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎవరూ కూడా వాగులు, వంకలు దాటవద్దని ఎంపీడీవో రజ్వీర్ సూచించారు. సేవాదాస్ నగర్ గ్రామానికి వెళ్లే మార్గంలో వాగు వరదతో ప్రవహించడంతో ప్రాణాలను లెక్క చేయకుండా కొంతమంది ప్రమాదకర పరిస్థితిలో వాగుదాటుతున్నట్లు తెలిసిందన్నారు. వాగు వద్ద పరిశీలించిన అనంతరం ఎవరూ కూడ వాగు నుంచి దాటకుండా కంచె వేయించారు. కట్టెలు అడ్డంగా పాతించి వాటికి రెడ్ రిబ్బన్ కట్టించి ఎవరూ వెళ్లకుండా సిబ్బందిని అక్కడ కాపలా ఉంచారు. ఆయన వెంట ఎంపీవో లక్ష్మణ్, నాయకులు, సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

OLD AGE HOME

★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.

NT-325766-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

బదిలీపై వెళ్తున్న డీఎఫ్‌వోకు సన్మానం



మాట్లాడుతున్న డీఎఫ్‌వో కేశవులు

ఎదులాపురం, జూలై 21 : ఆదిలాబాద్ అగ్నిమాపక శాఖ అధికారిగా ఐదేండ్లు పని చేసి బదిలీపై రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలికి వెళ్తున్న బీ కేశవులుతో పాటు ఏడీఎఫ్ జనార్దన్ రెడ్డిని ఆదివారం అగ్నిమాపక శాఖ కార్యాలయంలో సిబ్బంది సన్మానించారు. సుదీర్ఘకాలం ఆదిలాబాద్‌లో పని చేసి బదిలీపై వెళ్తున్నందుకు బాధగా ఉందని డీఎఫ్‌వో బీ కేశవులు కన్నీరు పెట్టుకున్నారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శివాజీ, కాంతారావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

బోథ్ మాజీ సర్పంచ్‌కు పరామర్శ

పరామర్శిస్తున్న ఏఎంసీ చైర్మన్, నాయకులు

బోథ్, జూలై 21 : బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్‌యాదవ్ ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, సొసైటీ డైరెక్టర్ జీ రాజుయాదవ్, జీకే గంగాధర్, ఆరె విఠల్, బీ గోవర్ధన్ అతడిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా ఆజాద్ సమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ఎదులాపురం, జూలై 21 : బడుగు బలహీన వర్గాల కోసం ఆజాద్ సమాజ్ పార్టీ పని చేస్తున్నదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ షకీల్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బీమ్ ఆర్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించారు. కార్యక్రమంలో ఆజాద్ సమాజ్ పార్టీ కోశాధికారి రహమత్‌అలీ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గులాబ్ రావు, అధ్యక్షుడు గోపి పాల్గొన్నారు.

మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు

ఎదులాపురం, జూలై 21 : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు మావలలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ గోవర్ధన్, రాజన్న, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, సురేశ్, ప్రవీణ్, గౌతమ్, వెంకటేశ్, దినేశ్, అఖిల్, అనిల్, హరీశ్ పాల్గొన్నారు.

ఎడతెరిపిలేని ముసురు

నార్నూర్, జూలై 21: నార్నూర్, గాదిగూడ మండలాల వ్యాప్తంగా రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నది. దన్నుగూడ, బారిక్‌రావ్‌గూడ, గాదిగూడ మండలంలోని మారుతిగూడ, కునికసా గ్రామ సమీపంలోని ఒర్రెలు ప్రవహించాయి. ఎంపల్లి తండా, చిత్తగూడ, మేడిగూడ గ్రామాలకు వెళ్లే రహదారులపై కల్వర్టులు కోతకు గురయ్యాయి. దీంతో ఆ గ్రామాల వెళ్లే ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది.

మైనార్టీ గురుకుల ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు

భైంసా, జూలై 21: భైంసాలోని మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులైన జాదవ్ ప్రకాశ్, గంధం సాయినాథ్, పల్సి పద్మ, అబ్దుల్ హైమద్‌లకు ఉద్యోగోన్నతులు లభించాయని ప్రిన్సిపాల్ జబ్బార్ ఒక ప్రకటనలో తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

2001-02 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు

ఇంద్రవెల్లి, జూలై 21: ఇంద్రవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని కాగ్నే ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులను సన్మానించి పాదాభివందనాలు చేశారు.

కనుల పండువగా ఉట్